# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

రీజినల్ మేనేజరు వారి కార్యాలయము,

నెం.పి2/684(01 )/16-ఆర్.యమ్.కె — కృష్ణా రీజియన్,విజయవాడ, ది.27.06.2016

## <u>పరిమిత ఉద్యోగ ప్రకటన</u>

ఏ.పి.యస్.ఆర్.టి.సి కృష్ణా రీజియన్‌లో ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ కులముల(ఎస్.సి) మరియు షెడ్యూల్ తెగల (ఎస్.టి.) బ్యాక్ లాగ్ ఉద్యోగముల (Limited recruitment) కొరకు అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(ఎ) <u>పెయింటర్ ఉద్యోగముల కొరకు</u> - ఖాళీల సంఖ్య -(1)

<u>అర్హత</u> - షెడ్యూల్ కులము(ఎస్.సి)నకు చెందిన I.T.I (Painter) లేదా తత్సమాన అర్హత కలిగిన అభ్యర్ధులు అర్హులు. అభ్యర్థులు రెగ్యులర్ టైమ్ స్కేలు లో నియమించబడతారు.

<u>వయస్సు</u>- 01.07.2016 నాటికి 18 సం॥ల వయస్సు కన్నా ఎక్కువ మరియు నుండి 35 సం॥ కన్నా తక్కువ ఉండాలి. స్త్రీలు అర్హులు కారు.

(బి) <u>డ్రైవరు ఉద్యోగముల కొరకు</u> - షెడ్యూల్ కులముల (ఎస్.సి) మరియు షెడ్యూల్ తెగల (ఎస్.టి.) బ్యాక్‌లాగ్ డ్రైవరు ఉద్యోగముల కొరకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నెలకు రూ.13,700/- కన్సాలిడేటెడ్ వేతనంతో నియామకానికి షెడ్యూల్ కులముల(ఎస్.సి) మరియు షెడ్యూల తెగల(ఎస్.టి) అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

**(1) <u>ఉద్యోగముల ఖాళీల సంఖ్య</u>**

| కేటగిరీ | జనరల్ | స్త్రీలు |
|---|---|---|
| ఎస్.సి | 00 | 245 |
| ఎస్.టి | 50 | 98 |

**(2) <u>డ్రైవరు ఉద్యోగమునకు అర్హత ప్రమాణాలు:</u>**

(ఎ) దరఖాస్తు చేయునాటికి హెచ్.యం.వి మరియు హెచ్.జి.వి లేదా హెచ్.టి.వి. నడుపుటకు అర్హత లైసెన్సు సర్వీసు 18 నెలలకు తక్కువ కాకుండా మరియు లైసెన్సు చెల్లుబాటులో ఉండాలి.

(బి) ఎత్తు 160 సెం॥మీ కన్నా తక్కువ ఉండరాదు.

(సి) ప్రాంతీయ భాష తెలుగు లేదా ఉర్దూ చదువుట, వ్రాయుట వచ్చి ఉండాలి.

(డి) 01.07.2016 నాటికి 22 సంవత్సరాల వయస్సు కన్నా ఎక్కువ మరియు 45 సం॥రాల వయస్సు కన్నా తక్కువ ఉండాలి.

(ఎఫ్) ఎస్.టి. మాజీ సైనికోద్యోగి అభ్యర్థులు కూడా అర్హులే.

(జి) రాష్ట్ర ఉత్తర్వు అనగా కంబైండ్ మెరిట్ పైన స్థానికేతరులకు మరియు స్థానికులకు 20% మరియు స్థానిక అభ్యర్ధులకు 80% అమలు చేయబడుతుంది. (Wherever applicable)

(హెచ్) స్థానిక అభ్యర్థులు ఇప్పటి వరకు గత 7 సం॥ల కాలానికి తక్కువ కాకుండా తప్పని సరిగా స్థానిక ప్రాంతానికి చెందినవారై ఉండాలి.

(ఐ) డ్రైవరు ఉద్యోగములకు దరఖాస్తు చేసుకొనుటకు వికలాంగులు అర్హులు కారు.

**<u>(సి) దరఖాస్తుల అమ్మకము:</u>**

(ఎ) **ది.08.07.2016 నుండి ది.25.07.2016** వరకు దరఖాస్తు ఫారములను రీజినల్ మేనేజరు వారి కార్యాలయము, కృష్ణా రీజియన్ విజయవాడ నందు అన్ని పనిదినములలో ఉదయం10.30 గం॥ నుండి సాయంత్రం 17.00 గం॥ వరకు అమ్మబడును. అభ్యర్థులు రూ.100/- చెల్లించి నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను పొందవచ్చును.

(బి) ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్‌లవద్ద తమ పేర్లను నమోదు చేసుకొనివుండి సదరు ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్‌ల ద్వారా ఈ ఉద్యోగాలకు స్పాన్సర్ చేయబడిన వారు కూడా రూ.100/-లు (వంద రూపాయిలు) చెల్లించి దరఖాస్తులను కొనుగోలు చేసి అవసరమైన అన్ని సర్టిఫికెట్ ప్రతులను జతపర్చి దరఖాస్తు చేయవలెను.

త్రిప్పిచూడుము

(సి) బయట ఏజెన్సీల నుండి కొనుగోలు చేసిన లేదా జిరాక్స్ తీసిన దరఖాస్తులు అంగీకరించబడవు.

(డి) ఒక అభ్యర్ధి ఒక దరఖాస్తుకంటే ఎక్కువ దాఖలు చేయరాదు.

(డి) **దరఖాస్తు దాఖలు చేయుటకు చివరితేది:** పూర్తి చేయబడిన దరఖాస్తులను, దరఖాస్తు రీజినల్ మేనేజరు **వారి కార్యాలయము, కృష్ణా రీజియన్, విజయవాడ లోనే దాఖలు చేయాలి.**

**దాఖలు చివరితేది: ది.25.07.2016 సాయంత్రం 05.00 గంటలలోపు మాత్రమే.**

**(5) దరఖాస్తుతో పాటు జత చేయవలసిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు:**

(ఎ) విద్యార్హతలు మరియు వయస్సు సర్టిఫికెట్ (ఉన్నఎడల)

(బి) కులధృవీకరణ పత్రము సర్టిఫికెట్ లేదా ఆరు నెలల లోపు సంబంధిత రెవిన్యూ అధికారి (యం.ఆర్.వి/ ఆర్.డి.ఓ) చే జారీ చేయబడినది. తప్పనిసరిగా జతపరచవలెను.

(సి) ఇటీవల తీసిన రెండు (2) పాస్ పోర్టు సైజు ఫోటోలు

(డి) 20 X 10 సెం॥మీ సైజుగల రెండు (2) స్వంత చిరునామా కవర్లు.

(ఇ) ఇప్పటి వరకు గత 7 సం॥లకు తగ్గని కాలానికి సంబంధించిన నివాస ధృవీకరణ పత్రము (యం.ఆర్.ఓ/ వి.ఆర్.ఓ) చే జారీ చేయబడినది).

(ఎఫ్) డ్రైవింగ్ లైసెన్సు పూర్తి వివరములు తెలుపు పత్రము (అన్ని ఎండార్సుమెంట్లు మరియు అన్ని రెన్యూవల్స్ చూపేలా) ఆర్.టి.ఏ ఆఫీసు నుండి తీసుకొన్న పత్రము (డ్రైవరు ఉద్యోగముల కొరకు)

గమనిక: పై డాక్యుమెంట్ల్ / సర్టిఫికెట్ల ధృవీకరించిన జిరాక్స్ కాపీలను మాత్రమే దరఖాస్తుతో జతపరచవలెను. ఒరిజినల్ డాక్యుమెంట్లు / సర్టిఫికెట్లు ఇంటర్వ్యూ సమయమున తప్పక చూపవలెను.

**(6) జనరల్:**

(ఎ) ఎంపికైన డ్రైవరు అభ్యర్ధులకు ఎ.పి.యస్.ఆర్.టి.సి చే నిర్ధేశించబడిన మెడికల్ ఫిట్‌నెస్ పరీక్ష చేయబడును. ఫిట్‌నెస్ ఉన్న అభ్యర్ధులు సెక్యూరిటీ డిపాజిట్ రూ.1,000/-లు చెల్లించిన పిదప అభ్యర్ధులు తమ స్వంత ఖర్చులపై శిక్షణకు హాజరవ్వాలి.

(బి) ఎంపికైన అభ్యర్ధుల సేవలు నియామక రీజియన్‌లో ఉపయోగించబడును. అయితే అత్యవసర పరిస్థితులలో వారు ఇతర రీజియన్‌లో కూడా పనిచేయుటకు సంసిద్ధులై ఉండాలి.

(సి) ఎంపికైన డ్రైవరు అభ్యర్ధులు డిపోలు కేటాయించునప్పడు సదరు డిపోలలో విధులకు హాజరగు ముందు రూ.100/- నాన్ జ్యూడిషియల్ స్టాంపు పేపరు మీద అగ్రిమెంట్ వ్రాసి సదరు డిపో మేనేజరు వారికి అందచేయవలసి ఉంటుంది. అగ్రిమెంట్ లోని అన్ని నియమ నిబంధనలు పాటించవలెను.

గమనిక: ఎ.పి.యస్.ఆర్.టి.సి వారు ఎలాంటి కారణముచూపకనే ఈ నియామకములను ఏ సమయంలో నైనా వాయిదా వేయుటకు/రద్దుచేయుటకు అవసరమైనమేరకు తగు చర్య తీసుకొనుటకు హక్కు కలిగియున్నారు.

రీజినల్ మేనేజరు

**ఏ.పి.యస్.ఆర్.టి.సి.,**

**కృష్ణారీజియన్, విజయవాడ.**

దీనిని నకలు అన్ని డిపో కార్యాలయములయందు నోటీసు బోర్డు నందు ప్రదర్శించుట కొరకు పంపడమైనది